## :: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో :: (02.01.2021)

**01.** పల్లవి : ఎదురా రఘుపతికి నీ విటు రావణా నేఁ ।
డిదేమి బుద్ధి దలఁచి తిట్లాయె బ్రదుకు ॥ ॥ ఎదురా ॥

**02.** చరణం : హరుని పూజలు నమ్మి హరితో మార్కొనఁగ ।
విరసమై కూలితివి వెఱ్ఱి రావణా ।
వరుసతోడ బ్రహ్మవరము నమ్మి రాము ।
శరణనకుండఁగానే సమసెఁగా కులము ॥ ॥ ఎదురా ॥

**03.** చరణం : జపతపములు నమ్మి సర్వేశు విడువఁగా ।
విపరీత మాయెఁగా వెఱ్ఱి రావణా ।
వుపమలన గడు తా నున్న జలనిధి నమ్మి ।
కపులపాలైతివిగా కదనరంగమున ॥ ॥ ఎదురా ॥

**04.** చరణం : బంటతనము నమ్మి పైకొన్న రాఘవు ।
వింటఁ బొలిసితివిగా వెఱ్ఱి రావణా ।
యింటనే శ్రీ వేంకటేశ్వరునిఁ గొలిచి ।
వెంటనే సుఖియాయె విభీషణుఁడు ॥ ॥ ఎదురా ॥

- - -

:: " సుందరకాండ పఠనం " - కార్యక్రమం ముగింపులో ... :: (02.01.2021)

**01.** పల్లవి : శ్రీ హనుమ జయ హనుమ శ్రీ హనుమ జయ హనుమ !

!! శ్రీ హనుమ !!

**02.** చరణం :

అంజన తనయ జయ హనుమ - జానకి మోదక జయ హనుమ !

అంగద సన్నుత జయ హనుమ - శ్రీరామ దూత జయ హనుమ !!

!! శ్రీ హనుమ !!

**03.** చరణం :

ఆరోగ్య రక్షక జయ హనుమ - రావణ దర్పఘ్న జయ హనుమ !

లక్ష్మణ ప్రాణద జయ హనుమ - సింహిక ఘాతుక జయ హనుమ !!

!! శ్రీ హనుమ !!

**04.** చరణం :

ఉత్సాహ వర్ధక జయ హనుమ - జలధి లంఘన జయ హనుమ !

ఏకాంగ వీరా జయ హనుమ - లంకిణీ శిక్షక జయ హనుమ !!

!! శ్రీ హనుమ !!

**05.** చరణం :

సుగ్రీవ సచివా జయ హనుమ - సుందర మూర్తి జయ హనుమ !

అజ్ఞాన హరణ జయ హనుమ - పావన చరిత జయ హనుమ !!

!! శ్రీ హనుమ !!

**06.** చరణం :

పంచ దివ్యముఖ జయ హనుమ - జ్ఞాన గుణాంబుధి జయ హనుమ !

విజ్ఞాన దాయక జయ హనుమ - సంగీత లోలా జయ హనుమ !!

!! శ్రీ హనుమ !!

- - -